# అభివృద్ధి కొనసాగాలంటే మరో అవకాశం ఇవ్వండి

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- నల్లగొండ 4,5,21 వార్డుల్లో ప్రచారం



నల్లగొండలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ, అక్టోబర్ 17 : నల్లగొండ పట్టణంలోని ప్రధాన కూడళ్లలో రూ.1,450 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నానని ఇదే అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి తనకు అవకాశం ఇవ్వాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి కోరారు. నల్లగొండ పట్టణంలోని 4,5,21 వార్డుల్లో మంగళవారం ఇంటింటి ప్రచారం చేసి కారు గుర్తుకు ఓటు వేసి మరో సారి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా ప్రాంగణం కలెక్టరేట్‌కు కూత వేటు దూరంలో ఉన్నప్పటికీ దీనిని గతంలో ఎవరూ పట్టించుకోలేదని తాను గెలిచిన తర్వాత ఈ ప్రాంగణానికి రూ. 2 కోట్లతో డబుల్ రోడ్డు వేయడంతో పాటు సీసీ రోడ్లు ,ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి సిటీ వాతావరణం తీసుకొచ్చానని తెలిపారు. మహిళా ప్రాంగణానికి గతంలో రావాలంటే కనీసం రోడ్డు లేక లైటింగ్ లేక రాత్రి పూట ఎంతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలోనే రోడ్డు వేయించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అవి పూర్తి స్థాయిలో అమలు కావాలంటే రాష్ట్రంలో సీఎం కేసీఆరే రావాలని అన్నారు. పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టినట్లుగా ఈ సారి అదికారంలోకి రాగానే మార్చి నుండే ఆసరా పింఛన్‌తో పాటు తెల్లకార్డు కలిగిన వారికి ఉచిత బీమా అమలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, కౌన్సిలర్ పున్నా గణేశ్, ఇబ్రహీం, రావుల శ్రీనివాస్ రెడ్డి, పొనుగోటి జనార్దన్ రావు, రత్నగిరి శ్రీనివాస్ సంపత్ పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేకు అడుగడుగునా నీరాజనం..

ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో మూడు షిఫ్టులుగా చేపట్టే ప్రచారానికి కాలనీల నుంచి విశేష స్పందన లభిస్తుంది.

ప్రచారం చేస్తున్న సమయంలో మహిళలు హారతులతో స్వాగతం పలుకుతూ తిలకం దిద్ది మరో సారి మీకే ఓటు వేస్తామని చెప్తున్నారు. మంగళవారం మహిళా ప్రాంగణం నుండి మొదలు పెట్టిన ప్రచారం కలెక్టరేట్ నుండి బీటీఎస్‌లోని పలు కాలనీల్లో తిరిగి నల్లగొండ అబివృద్ది కావాలంటే మరో సారి తనకు అవకాశం ఇవ్వాలంటే అభ్యర్థించారు.

# ఎన్నికల మార్గదర్శకాల మేరకు విధులు నిర్వర్తించాలి

- ఎస్పీఅపూర్వరావు
- సెక్టోరియల్ పోలీస్ అధికారులకు శిక్షణ




శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ అపూర్వరావు

నీలగిరి, అక్టోబర్ 17 : ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలీస్ అధికారులు ఎన్నికల విధులు నిర్వర్తించాలని, సెక్టోరియల్ పోలీస్ అధికారులు పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ అపూర్వరావు అన్నారు. జిల్లా పోలీస్ అడిటోరియంలో మంగళవారం సెక్టోరియల్ పోలీస్ అధికారుల శిక్షణలో ఆమె మాట్లాడారు. ఈసందర్భంగా ఎన్నికల్లో పోలీస్ అధికారులు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాధ్యతలు, ఎన్నికల నియమాలు, నిబంధలను ఆమె వివరించారు. ప్రతి పోలీస్ అధికారి ఎ న్నికల నియామవళిని తూచా తప్పకుండా పాటించాలని ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిపేందుకు కృషి చేయాలని అన్నారు. గ్రామాల్లో సమస్యలు సృష్టించే వారిని ముందుస్తుగా బైండోవర్ చేసి వారిపై పూర్తి నిఘా ఉంచాలన్నారు. చెక్ పోస్టుల దగ్గర ఇతర ప్రదేశాల్లో తనిఖీల్లో వీడియో కవరేజ్, క్యాష్, లిక్కర్, ఇతర వస్తువులు పట్టుబడినప్పుడు ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేయాలన్నారు. ఎస్ఎస్‌టీ టీమ్స్, ఫ్లయింగ్ స్క్వాడ్స్ విధుల్లో ఉండే అధికారులు ర్యాలీలు, మీటింగ్‌లు నిబంధనలకు లోబడి ఉన్నాయా లేవా అని పర్యవేక్షణ చేయాలన్నారు. సమస్యాత్మక గ్రామాలపై దృష్టి సారించి ఎప్పటికప్పుడు పర్యటిస్తూ బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమావేశంలో డీఎస్పీలు సోమ్‌నారాయణ సింగ్, శ్రీధర్‌రెడ్డి, గిరిబాబు, వెంకటగిరి, మొగిలయ్య, సైదానాయక్ పాల్గొన్నారు.



శిక్షణకు హాజరైన సెక్టోరియల్ అధికారులు

## డీసీఎంఎస్ పాలకవర్గం రద్దు..!

నల్లగొండ, అక్టోబర్ 17: డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యకు పదవీ గండం వచ్చి పడింది. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న సూర్యాపేట పీఏసీఎస్ పాలక వర్గం రద్దుతో ఉమ్మడి జిల్లా డీసీఎంస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న జానయ్యను కో ఆపరేటివ్ చట్టం ప్రకారం అనర్హుడిగా తేల్చనున్నారు. ఉమ్మడి జిల్లా నాగార్జున సహకార మార్కెటింగ్ సొసైటీ పాలక వర్గం 13 మందితో ఉండగా దీనికి వట్టె జానయ్య చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. సహకార చట్టం ప్రకారం ఏడాదిలో రెండు సార్లు సొసైటీ సభ్యులతో సమావేశం నిర్వహించాలి. అయి తే సూర్యాపేట పీఏసీఎస్ నిబంధనల ప్రకారం సమావేశం నిర్వహించలేదు. దాంతో సూర్యాపేట డీసీఓ శ్రీధర్ ఇటీవల చైర్మన్‌తో పాటు ఆ పాలక వర్గంలో ఉన్న 13 మంది సభ్యులను వివరణ కోరుతూ నోటీసులు జారీ చేశారు. గడు వు లోపల వారి నుండి ఎలాంటి వివరణ రాకపోవడంతో ఆటోమేటిక్‌గా పాలక వర్గం రద్దు అయినట్టు శ్రీధర్ తెలిపారు. అయితే సూర్యాపేట పీఏసీఎస్ రద్దు అయినందున నల్లగొండ డీసీఎంఎస్‌కు జానయ్య అనర్హులని దీనికి మీ దగ్గర ఏమైనా సంజాయిషీ ఉంటే ఇవ్వాలని నల్లగొండ డీసీఓ రేపాల కిరణ్ నోటీసు పంపారు. చైర్మన్ జానయ్యతో పాటు పాలక వర్గంలో ఉన్న 13 మంది సభ్యుల నుంచి నేడో రేపో వివరణ రాగానే ఈ సొసైటీని రద్దు చేయనున్నట్లు డీసీఓ తెలిపారు.

# విద్యార్థులు పరిశోధన నైపుణ్యాలు పెంచుకోవాలి

- ఎన్‌సీటీఈ సభ్యుడు ప్రొఫెసర్ శంకర్



డీవీఎంలో ఎంఈడీ తొలి బ్యాచ్ విద్యార్థులతో
ఎన్‌సీటీఈ సభ్యులు ప్రొఫెసర్ శంకర్

రామగిరి, అక్టోబర్ 17: మాస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్( ఎంఈడీ) పూర్తి చేసిన విద్యార్థులు పరిశోధన నైపుణ్యాలు పెంచుకోవాలని నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సీటీఈ) సౌత్ రీజియన్ సభ్యుడు, ఓయూ ప్రొఫెసర్ పారుపల్లి శంకర్ సూచించారు. నల్లగొండలోని చర్లపల్లిలోని డీవీఎం కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో 2021-23 బ్యాచ్ నాలుగో సెమిస్టర్ డిసర్టేషన్ ఫైనల్ వైవాకు ఆయన ఓయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ దుర్గేశంతో కలిసి మంగళవారం పాల్గొన్నారు. తొలుత విద్యార్థులకు పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు.కార్యక్రమంలో డీవీఎం విద్యా శిక్షణ కళాశాలల ప్రిన్సిపాళ్లు డాక్టర్ పి.గంగాధర్‌రావు, బి.నారాయణరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ బొడ్డుపల్లి రామకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అనస్తీషియన్లకు సన్మానం



డాక్టర్‌ను రమేశ్‌ను సన్మానిస్తున్న ఐఎంఏ సభ్యులు

నీలగిరి, అక్టోబర్ 17 : నల్లగొండ పట్టణంలోని ఐఎంఏ భవన్‌లో మంగళవారం రాత్రి ప్రపంచ అనస్తీషియా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు అనస్తీషియా వైద్యులను సన్మానించారు. ఈసందర్భంగా ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.ఏసీహెచ్ పుల్లారావు మాట్లాడుతూ వైద్యరంగంలో అనస్తీషియాల పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో ఐ ఎంఏ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ అనితారాణి, కోశాధికారి డాక్టర ప్రవీణ్, వైద్యులు గోపాల్‌రెడ్డి, విజయ్, రాజేశ్వరి, విశ్వజ్యోతి, కీర్తి, వినోద్, ప్రశాంత్, సోంబాబు, అవంతి, నరహరి, శోభ, చైతన్య, లావణ్య, శశాంక, శిశుపాల్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, వినయ్‌రెడ్డి ఉన్నారు.

## ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న సర్పంచ్ రమాదేవీ జైపాల్‌రెడ్డి

నల్లగొండ రూరల్, అక్టోబర్ 17 : మండలంలోని పెద్ద సూరారం గ్రామానికి చెందిన మాదాసు భిక్షమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రూ.10 వేలు పంపడంతో సర్పంచ్ కోట్ల రమాదేవీ జైపాల్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుండె వెంకన్న, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ముసుకు రామచంద్రు, సీనియర్ నాయకులు కరుణాకర్‌రెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ కోట్ల జలంధర్‌రెడ్డి, చెరువు సంఘం చైర్మన్ వెంకన్న పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆత్మకూరు(ఎం), అక్టోబర్17 : మండలంలోని పల్లెపహాడ్‌కు చెందిన ఓర్సు దుర్గమ్మకు రూ.60వేలు, కాలె వెంకటేశానికి రూ.12వేలు సీఎం సహాయ నిధి నుంచి మంజూరయ్యాయి. సంబంధిత చెక్కులను మంగళవారం బీఆర్ఎస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కాలె మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకర్, పెంటయ్య, పరశురాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళ ను సద్వినియోగం చేసుకోవాలి



పరీక్షలు చేస్తున్న వైద్యాధికారులు

తిప్పర్తి, అక్టోబర్ 17: ప్రభుత్వం పీహెచ్‌సీలో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళాను సద్వినియోగం చేసుకోవాలని పీహెచ్‌సీ డాక్టర్ ప్రదీప్ బాబు సూచించారు. స్థానిక పీహెచ్‌సీలో మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిప్పర్తి పీహెచ్‌సీలో మూడు వారాలు ఆరోగ్య మహిళాను అమలు చేస్తున్నామని సు మారు 800 మంది మహిళలకు పరీక్షలు నిర్వహి ంచినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బందిపాల్గొన్నారు.

## రూ.లక్ష నగదు పట్టివేత

రాజాపేట, అక్టోబర్ 17 : మండలంలోని నెమిలె క్రాస్‌రోడ్డు వద్ద మంగళవారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరుకు చెందిన శరత్‌కుమార్ బైక్‌పై రాజాపేటకు వస్తుండగా పోలీసులు బైక్‌ను తనిఖీ చేయగా అతని వద్ద లభించిన నగదుకు సరైన పత్రాలు లేకపోవడంతో రూ.1,04,160 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు.